# బ్రదుకు విలువ

కొంచం వాలుగన్నా సూర్యుడింకా తేజస్సును విడనాడకుండా, భూమినంతనూ ఎండచే మండేటట్టు చేస్తూనే యున్నాడు. వేడిగాడ్పు వీస్తూ, అప్పటప్పట, చెమటెక్కిన శరీరాలను ఆరబెడుతూ, మలయా నిలమా అన్నట్లు అనిపిస్తూవుంది. కళ్ళకు కాంతి తీవ్రంగా వున్నా, మళ్ళీమళ్ళీ వీచే గాలికి వినోదవంతంగా కనబడసాగింది.

నడిచేరోడ్డు తార్రోడ్డు. ఉత్తి పాదానికి భగ్గుమంటుంది. కాని టైరుగల బళ్ళు 'టంచన్'గా పోగలవు ఆ బళ్ళల్లో జనం కూడా అంత 'టంచన్'గాను కూచోగలరు. నాం పెద్దుబండి గిత్తకు నాడాలు వేడెక్కినా, గిట్టల మూలంగా చుర్రుమనదు కాబోసు, ఒక బండి ఆలాంటిది పోతూవుంది. మరో మూట లబ్బి ఆగిఆగి, బరువు బుజంమార, నడుస్తూవున్నాడు, ఆ చెట్టు నీడ ఆ చెట్టునీడ అంచీలుగా చేసుకుంటూ.

కడచని రెండుమూడు మైళ్ళు ఆరోగ్గున నడిస్తే, ప్రక్కనో కంపెనీ! గిర్రున తిరిగే "గాలిచక్రం", ధగధగ మెఱసే ఎలెక్ట్రిక్ స్తంభం, అతి శ్రద్ధగా అంటమోపిన ఆవురు గడ్డికప్పులు! ఆ ఆవరణలోగల కంజాయింపులు అన్నీ అందు పనిచేసేవాళ్లకు అనుకూలంగా అమర్పబడి వున్నాయి "కాంటీన్" నుండి "కిండర్ గార్డెన్" వఱకు మొదళ్ళు లోపలనుండి కనబడక పోయినా, పూలతీగల చివళ్లు పైకెగబ్రాకి ఎఱ్ఱపూవులతోనో, పసుపుపచ్చని పూవులతోనో విరాజిల్లుతూ వెలువడి వికసించి వుండేని. ఎండైనా ఏ చెట్టూ ఇగురోసి, అంతో ఇంతో ఇంపు గొల్పుతూ నేవుంది, పెరిగి పేదరిక మెడసినదానికిసుల్లే, ఆ చుట్టు పట్లకంతకూ పెరగకూరున్నూ.

ఒకదాన్ని మించి ఒకటి చిత్రంగా కనిపించునవున్నాయి ఆ కంపెనీ దైనిక కార్యకలాపంలో. వాని నన్నింటినీ గూడ్డానికప్పుడప్పుడు ప్రేక్షకులు వస్తూవుంటారు. ఆ ప్రేక్షకుల్లో ఆడవాళ్లు మగవాళ్ళు కూడా వుంటారుగాని, చూడవచ్చేవారు ముందుగా "కొనుగోలు ఉద్యోగస్థు"నకొక అనుజ్ఞాపత్ర మిమ్మని లేఖ వ్రాయాలి. ఆ అనుజ్ఞాపత్రివచ్చినపిమ్మట ఆఆవరణలోకి ప్రవేశించి అందులోగల పరిశ్రమ ఫక్కీలన్నీ చూడవచ్చును. చాలా బందోబస్తుగా వుంటాయి అందలి 'రూల్సు' 'రిస్ట్రిక్షన్సు'. ఎప్పుడైనా ఎవరైనా మాచేరో లేదో "స్ట్రాంగ్ రూమ్" అని ఒకటివుంది. "గోడ్రెజ్" 'మేక్'ది దాని గోడకు అమర్చి ఒక పెద్ద 'చర్చి' గంటలాంటి గంట వుంది. తలుపుకు ఇనుప కటకటాలు 'డబుల్ లాక్' అవి అన్నీ అమార్! మఱెన్నీ ఓ ప్రక్కను మఱో గోడను అతి విడ్డూరపు చిహ్నాలు, "బంగాళా" అని ఓ పట్టె మంచం బొమ్మ, "ఆఫీస్" అని ఓ టేబిల్ బొమ్మ, "గారేజి" అని ఓ 'కార్' బొమ్మ- "ఎ" దాకా హెచ్చుతగ్గుల నమూనాలు, మఱెన్నీ మంచినీళ్ళ సీసా, వలసిన కుర్చీలు, 'ట్రే'లు, బొద్దులు దస్కులు అన్నీ అతిశుభ్రంగా సువాయాసమిచ్చేవిగా కానవస్తాయి రెండు చక్రాల 'ట్రాలీ'లమీద పెద్దపెద్ద 'పేకేజీ'లు లాగబడి క్రమక్రమంగా లారీల కెత్తబడుతూవున్నాయి. ఆచక్రాలు "షెడ్డు"లో గచ్చుమీద పోతూంటే డబడబా చప్పుడవుతూవున్నా కానటే మనుష్యులనిశ్శబ్దం!

అదంతా అలవాటుతో కూడుకొన్న పనిగా అగపిస్తుంది పనిఅంతా కాల పరిమితికిలొంగి, లాభదాయకంగా వుండడమనేది అక్కడే చూడగలము. ఆవరణలో మళ్లీ పొగవచ్చే యంత్రాలు లేవు బరువు అనిపించే 'గర్డర్సు' లేవు, గొడ్డళ్ళు లేవు.

ఒకషెడ్డులో ఒకగోడవద్ద ఒక మేజా బల్లమీద ఒక 'ట్రే' వుంది. ఆ 'ట్రే' ఎదుట నిలబడి ఒక నీరజాక్షి "గ్రేడింగు" కాబోలు నడుపుతూవుంది. చేసేపని కానరావడానికి ఆతట్టుకు చేతులు ముఖంపెట్టుకు పనిచేస్తూ వుంది. ఈతట్టుకు కనిపించేవల్లా, సిగలో పువ్వులు, చెంగుచాఱలు, చీరతెలుపు, వొయ్యారం, వొదుగూను.

కంపెనీ చూడ్డానికివచ్చిన ఓముత్తకాశిని, కట్టడపు కాసులపేరు ఘల్లుమనేలా తన తేనె గాజులచేతులతోటి సవరించుకుంటూ ఆకార్మికయువతిని వెనకనుంచేపోల్చి "ఇలా మాడు! ఒసేవ్!" అంది అనేసరికి అది ముఖం ఇటు త్రిప్పుతూ శంఖాలతావళం సవరించుకుంటూ, "ఎందుకండీ!" అని "తంవరా!" అనిపోల్చి, "ఏం ఇలా వచ్చేరుఁ?" అని అడిగింది, పనిలో తిరుగ నిమగ్న అయి. "నీవిక్కడున్నావుటే? నీవు మా యింట్లో అంట్లు తోమిదానవుకాదుటే మొన్న మొన్నటిదాకా? ఎక్కడకో పోయావనుకున్నాను! ఈ పొగాకు కంపెనీలో పనిక్కుదిరావా?" అని అడిగింది, అపయినుంచి వచ్చినయిల్లాలు. కార్మికాంగన "అంతా మఱో నిమిషముండి చెప్తాను. తమరియింట్లో అంట్లు తోమినన్నాళ్లు తమరు నే తోమిన అంట్లే చూశారుకాని నా మొహం చూచి నారేకాదు. ఇప్పుడు చూడ బుద్ధయిందా?" అని అడిగింది.

అంతలో అయిదు అయిన ఘంటు సాయంత్రం కొట్టారు కార్మికులు ప్రేక్షకులు అంతాకూడా ఆవరణ ఖాళీచేయాలి!

"నేను కారులో వచ్చాను. నీవున్నూ నా

(54-వ పేజీ చూడండి)

రించుకుని ఆవిడకి కొనబోయే వస్తువాహన సామగ్రినంతా ఓ దండకం చదివి వినిపించి, అత్తవారింటికి సుభాకాంక్షలు పంపి, బావమరదులనో ళ్ళు తీపిచేయించి...ఎంత చెయ్యాలి . ఏంకథా ... జీవిత ప్రణయిని, వయ్యారంగా వచ్చి, వెండిగ్లాసులో కాఫీ, యివ్వబోతూ ... నువ్వు ఊహించుకోలేకపోయినా...తనే కొండదిగివచ్చి, 'యివాళ నా పుట్టిన రోజు' అంటే విని...ఏదో... యీగ వాలినట్టుగా.. 'అలాగా' అంటావుటయ్యా ... అర్భకుడా ... యిపుడయినా మించింది లేగు... మేలుకొని మహదానంద పడవయ్యా ... ఊహు ... శాస్త్రి కదులు తేగా.. శారదమొహంలోని కోపాన్ని, చంద్రబింబంలోని మసకతోనూ, వినీలాకాశంలోని కారు మేఘాలతోనూ ... ఎగిరే ముంగురుల్ని తుమ్మెద రెక్కలతోనూ ...ఎగిరే పమిటను దేవకన్య చెరగుతోనూ ...అసలు వ్యక్తిని కోపంతో నిలబడిన శకుంతలతోనూ...చివరకి, చేతిలో గ్లాసుతో సహా, గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్లేశారదని మత్తగజేంద్రగామినితోనూ...చిత్రిస్తూ... ఊహిస్తూ...అసలతను యీ లోకంలోనే ఉంటేగా...తప్పెవరిదో నాకుమాత్రం ఏం తెలుసూ ...యిదండీ జరిగినసంగతి! ★

## సీతాకోక చిలుక

మీరు సీతాకోకచిలుకలు కారు
మీ రంగులు సహజమైనవి కావు
మీ భావాలు నిజమైనవి కావు.
నా గొంగళీ పురుగు నాకు చాలు,
నా జీవితపత్రాన్ని ఆహారంగా
స్వీకరించింది
నామీద తన జీవితం గూడుకట్టుకొని
నన్ను అంటిపెట్టుకొని
నా బ్రతుకులో నిద్రపోయి
నా స్వప్నాలలోకి సీతాకోక చిలుకగా
ఎగిరి ఎగిరి ఆనందాన్నివ్వగలిగే
ఈ గొంగళీ పురుగు నాకు చాలు
ఇందులోంచే రాగలదు నిజమైన నిజం.

సేవకుడు :
బాబుగారూ, బాబుగారూ,
మన నేలమాన్యంలో చచ్చిపోయిన
చిలక మళ్ళా బతికింది.
దాని ముక్కుతో ఈబల్ల చెక్కమీద
రాసింది చూడండి.

ఒకటో. అ :
ఏం రాసింది.

రెండో. అ :
ఏం రాసింది.

శ్రీమం :
మాట్లాడే చిలక రాతకూడా
రాస్తుందా, ఏం రాసింది.

తండ్రి :
మరణించినా మాట్లాడే
ఈ రామచిలక
మళ్ళా బతికి రాసిన మాటలో
రెండే అక్షరాలున్నాయి

కొడుకు :
మొదటి అక్షరం ప్రే

మూడవ. అ. :
రెండవ అక్షరం మ.

తండ్రి :
కూడబలికి చదివితే
జీవితం అని అర్థం.

—[ఆలిండియా రేడియో ప్రసారితం]

(ఈ ఊహాకి ఊపిరిపోసింది క్రిస్టఫర్ ఫ్రై. అతడి ఋణానికి ఈ నాటిక ప్రోనోటు.)

★

## బ్రదుకు విలువ

(11-వ పేజీ తరువాయి)

"కారుమీద ఇంటికి రావమ్మ" అంది ప్రేమకురాలు ఆ శ్రామికాంగనతో. శ్రామికాంగన "ఎందుకులేండి! తమరుండండి! ఇంకా గేటుకాడ బిళ్ళ ఇవ్వాలి." అంది.

"నేనిస్తానులే ఆబిళ్ళ ఇల్లా ఇవ్వు!" అని తీసుకుని కార్మికాంగనను తన కారెక్కించుకు గేటు కీపర్ని పిలిచి బిళ్ళయిచ్చిందా వచ్చినఆమె. "తమదా? ఆమెదా?" అని అడిగేడు గేట్ కీపరు బిళ్ళ తీసికొంటూ. దానికి జవాబు చెప్పకుండానే "కారు" గేటావలకువెళ్ళి రోడ్డెక్కి బంయినుంది.

రోడ్డుమీద 'బెగ్గర్' "అమ్మలూ అమ్మలూ" అంటూ అరుస్తూనే వున్నాడు. 'కారు' వాణ్ని, వాడు నిలుచున్న చెట్టును కూడా దాటిపోయింది. "వీక్ ఎండ్ రౌండ్ ఆఫ్ రోజు నేడు" అని కారులోంచి కార్మికాంగన వేసిన కేక ఎవరికీ వినిపించనే లేదు. క్రొత్తనోట్లు గుది గుది ఆ కార్మికాంగన చేతిలో అలా మాయకుండానే వున్నాయి—కారు వెళ్ళి అమాంతంగా ఎదరవస్తూవున్న లారీకి తగిలి, రోడ్డుకో తట్టుగా లారీయున్నూ, మరోతట్టుగా ప్లెజర్ కారున్ను పడి పూరుకున్నాయి. అందులో మనుష్యులు ఇందులో మనుష్యులు కూడా డ్రైవర్ల సమేతంగా అంత దూరంలో పడి ప్రాణాలను గోల్పోయారు.

"ఎంతలో ఎంతపని జరిగిందీ" అని అనడానిక్కూడా అక్కడ రోడ్డుమీదున్న ముష్టివాడొక్కడూ కదలకుండా నోరు మెదపకుండా చెట్టు క్రింద నిశ్చేష్టుడై పోయాడు. కంపెనీ ఆఫీసుయొక్క దిడ్డికంత ఎంతగా ఎటు జరిపిచూచినా ఈ ముష్టివాడే కనబడ్డాడుగాని మరో దృశ్యం కానరాలేదు. ★

## గ్రంథస్వీకారము

**అనంతం:**—గేయసంపుటి; రచయిత రాంషా; ప్రత్యర్థులు (ప్రతులు వలయువారు) విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2 అని గాని, కళాకేళీ ప్రచురణాలయం, జామల్ కోట అని గాని వ్రాయవచ్చును.

అవతారికయందే రచయిత "కావ్యదూరులైన సగరులారా! మీ ఆత్మల్ని క్షాళనం చేసుకోండి. ఈ నవవేదం పఠించండి!" అని హెచ్చరించిరి 'సగరు' లనుటలో వారి అభిప్రాయము 'సగరపుత్రు'లై యుండనోపు. సగరపుత్రులు సాగరు లగుదురుగాని సగరులు కానేరరు. తమ కావ్యావతరణము గంగావతరణము వంటిదనియు, తమ రచన వేదతుల్యమనియు రచయిత భావించుచున్నారు.

ఓపికవహించి కావ్యము చదువువారు రచయిత భావముతో నేకీభావ మొందుట కష్టము. విన్నన్న చెప్పినదే వేదమైననాడు ఈకావ్యము నవవేదము కావచ్చును. 'ప్రతిభావ్యుత్పత్తులలో ప్రతిభగరీయసి' యని విశ్వనాథ సత్యనారాయణ గారొకపరి నుడివి యుండిరి. ఈ యువకవిలో ప్రతిభకంటె స్వోత్కర్షయు, వ్యుత్పత్తికంటె ఉత్పత్తియు నధికముగ గానవచ్చును

వీరి కావ్యమునుండి రెండు మచ్చుతునకలు:—

గోదావరిని సంబోధించి ఇట్లనుచున్నారు :

"నీనీలి నీలాల నినదించు తరగ
చిత్రించు చిత్రాల చిత్రకౌగులకు.
నీ చిరుతరగల నృత్య విన్యాస
మ్మానవేసునిభంగి నడకించనీవె.
నీ చిరుతరగలన్ నినదించురవళి
నాలోన లోలోన నడయాడనీవె."

సీతాకోక చిలుకతో ఇట్లనుచున్నారు :

ఓ సీతకోక చిలుకా!
నా మూగలోని పలుకా!
పరుగిడుచు పారిపోకే
నా జీవలోక విదితా!"

ఈ యువకవి కావ్యరచనోద్రేకములో "నిత్య కౌగిలి" "కవి హృదయము" "ధృవనక్షత్రము" "గరుడవర్ధనగములు" వంటి ప్రయోగములు చేయుటకు వెనుదీయరు.

ప్రారంభములోనే రచయిత "కుకవులు కావ్యప్రయోజనాల విస్మరించి" అనంతమైన కావ్యప్రవాహమును "కలుషితం చేశా"రని కుకవినింద యొనర్చియుండిరి. కావ్యప్రయోజనము మాట దేవు డెరుగును, అసలీ కావ్యభాగములందు ప్రతిపాద్య విషయ మేమో బోధపడుట లేదు.

మొత్తముమీద ఈ గ్రంథమునందు రచనకంటె ముద్రణ, అంతకంటెను చివరి పుటపై ముద్రింపబడిన కవి ఛాయాచిత్రముద్రణ ఆకర్షణీయముగ నున్నదని చెప్పవచ్చును ★

**"...In India's Life And Part of it"**

అనేక సంవత్సరాలుగా భారతదేశంలో నెలకొని, మారుమూల గ్రామాలకు సైతం కిరసనాయిల్, పెట్రోలు వగైరా నిత్యజీవితావసరాలను అందచేస్తున్న బర్మాషెల్ కంపెనీవారు భారతదేశంలోని వివిధజాతుల వారి ముఖలక్షణాలు వివరిస్తూ కొన్ని చిత్రాలు వేయించి, లోగడ వాటిని పత్రికా ప్రకటనల్లో వినియోగించారు. ఆ చిత్రాలన్నిటినీ చేర్చి యిప్పుడు చిన్న పుస్తకంగా ప్రకటించారు. ఆంధ్ర మరాఠీ, మోప్లా, భూటియా, కాశ్మీరు, లంబాడీ వగైరా జాతుల సుందరుల చిత్రాలు, ఆ జాతుల వారి ప్రత్యేక లక్షణాల వివరణలు ముచ్చటగా ముద్రించారు. ★